www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 286 | శుక్రవారం, 13 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 286 | FRIDAY, MARCH 13, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## యుద్ధం ఎఫెక్ట్.. గ్యాస్ కష్టాలు!

- కొనసాగుతున్న వాణిజ్య సిలిండర్ల కొరత
- పలుచోట్ల బ్లాక్‌లో విక్రయం
- హైదరాబాద్‌లో రూ.6వేలు పలికిన ధర
- అధికమైన డొమెస్టిక్ సిలిండర్ల బుకింగ్‌లు

2 లో..

## విచారణ ముగిస్తున్నాం

- ఎమ్మెల్యేల అనర్హత అంశంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లను పరిష్కరించినట్లు ప్రకటన
- స్పీకర్ తీర్పు కాపీలను పిటిషనర్లకు ఇవ్వకపోవడంపై విస్మయం
- 24 గంటల్లో ఆర్డర్ కాపీలు, 4 రోజుల్లో అన్ని పత్రాలు అందజేయండి
- తెలంగాణ స్పీకర్ కార్యాలయానికి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం

2 లో..



### ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెల రోజులు

## పని చేయండి

- మెడికవర్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో వైద్యులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే!
- ఫోర్త్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భూమి ఇస్తాం
- నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో ప్రారంభోత్సవంలో సీఎం
- నిజాం స్ఫూర్తితో మూసీ పునరుజ్జీవం
- ఆధునిక వసతులతో పర్యావరణహితంగా అభివృద్ధి
- నేడు మూసీ అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ



"ఏడాదిలో 11 నెలలు మీ కోసం, మీ కుటుంబం కోసం, మీరు పనిచేస్తున్న సంస్థల కోసం పనిచేయండి. ఒక్క నెల మాత్రం మీకు దగ్గరలో ఉన్న ఏదైనా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేయడానికి ప్రయత్నించండి. దాని వల్ల మీరు మరింత నేర్చుకునేందుకు అవకాశం లభిస్తుంది. ప్రజలకు మీపై నమ్మకం కలుగుతుంది. ప్రభుత్వాలు మిమ్మల్ని గౌరవించే విధానం మారుతుంది. ఇందుకోసం ఓ వెబ్‌సైట్ ప్రారంభించనున్నాం. మీకు తీరిక దొరికినప్పుడు వచ్చి సేవలందించండి. అందుకు అవసరమైన ఏర్పాట్లు మేం చేస్తాం"

-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు ఏదైనా ప్రభుత్వాస్పత్రిలో పనిచేయాలని కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికవర్ హాస్పిటల్‌ను గురువారం వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీఎం ప్రారంభించి మాట్లాడారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన మెడికవర్ ఆస్పత్రులకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ప్రైవేట్ డాక్టర్లు కూడా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగమైతే, పేదలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పెట్టే భోజనం ఎన్ని కేలరీలు ఉంటుందనేది రియల్ టైమ్‌లో తెలుసుకునేందుకు ఓ యాప్‌ను మిగతా 2లో..



## పీపీపీ పద్ధతిని ప్రోత్సహించండి

- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధనే లక్ష్యం: భట్టి
- డేటా సెంటర్లలో ఏఐ వినియోగాన్ని పెంచాలి: మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

2027 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని, ఇందుకోసం 'ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య(పీపీపీ)' పద్ధతిని ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో భాగంగా హోంశాఖ, పరిశ్రమలు-ఐటీ శాఖల ప్రతిపాదనలపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి(క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమి(ప్యూర్)తో పాటు రూరల్ అగ్రి రీజియన్ ఎకానమి(రేర్)కి కూడా సమ ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. రేర్ పరిధిలో పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చేలా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. శాంతిభద్రతల అంశంలో ఏ చిన్న పొరపాటుకు మిగతా 2లో..

## 2050 నాటికి 556 కి.మీ మెట్రో..

### రూ.4లక్షల కోట్ల భారీ ప్రణాళిక!

- హైదరాబాద్ రవాణా ముఖచిత్రం మార్చడమే లక్ష్యం
- హెచ్ఎండీఏ వర్క్‌షాప్‌లో కీలక నిర్ణయాలు




మైలర్‌దేవ్‌పల్లి, మార్చి 12 (వార్త వేదిక సూర్య):

విశ్వనగరం హైదరాబాద్‌ను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీ కసరత్తు చేస్తోంది. 2050 సంవత్సరం నాటికి పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని సమగ్ర మొబిలిటీ ప్రణాళిక పై గురువారం హోటల్ తాజ్ వివాంటాలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితర అధికారులు పాల్గొని నగర రవాణా వ్యవస్థపై కీలక ప్రతిపాదనలు చేశారు. 2050 నాటికి నగరంలో మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను 556.6 కిలోమీటర్లకు పెంచాలని ప్రతిపాదించారు. ఎంఎంటీఎస్ నెట్‌వర్క్‌ను కూడా మిగతా 2లో..

## ప్రతీకారం తీర్చుకుంటాం

- హోర్ముజ్ జలసంధి మూసేస్తామని స్పష్టం
- ఇరాన్ సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ
- భీకర యుద్ధం వేళ హోర్ముజ్ దాటి భారత్ చేరిన తొలి ఆయిల్ ట్యాంకర్






టెహ్రాన్: ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని ఆ దేశ కొత్త సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు. హోర్ముజ్ జలసంధిని మూసేస్తామని స్పష్టం చేశారు. సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోజ్తాబా ఖమేనీ తొలిసారి బహిరంగ సందేశాన్ని గురువారం విడుదల చేశారు. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హోర్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు. కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో మిగతా 2లో..

### మళ్లీ కాంగ్రెస్ పార్టీదే

## అధికారం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా



హైదరాబాద్, మార్చి 12 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నాలుగు ముక్కలైందన్నారు. తెలంగాణలో బీజేపీకి చోటు లేదన్నారు. గాంధీ భవన్‌లో గురువారం జరిగిన టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మహేశ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లతో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌కు క్లిష్ట సమయాల్లో దళితులు అండగా నిలబడ్డారని, రాబోయే పదవుల మిగతా 2లో..

### లిక్కర్ స్కామ్ కేసులో

## కవితకు నోటీసులు

- రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ పిటిషన్
- ఈనెల 16న విచారణకు హాజరుకావాలని కవితకు సూచన



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 16న విచారణకు హాజరుకావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు మరో ఆరుగురికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని కవిత నివాసంలో సీబీఐ అధికారులు గురువారం నోటీసులు అందచేశారు. ఈ నోటీసులపై 'ఎక్స్' వేదికగా స్పందించిన కవిత.. ఢిల్లీ మద్యం కేసును రౌస్ అవెన్యూ కోర్టు కొట్టేయడంతో పాటు దర్యాప్తు అధికారిపై మిగతా 2లో..




2 లో..

## 15 నుంచి ఒంటిపూట బడి

- ఆదివారం సెలవుదినం.. 16 నుంచి అమల్లోకి
- విద్యాశాఖ ఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 12 (వార్త వేదిక సూర్య):

ఒంటిపూట బడి ఈనెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు నిర్వహించాలని విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆదివారం సెలవుదినం కావడంతో 16 సోమవారం నుంచి అమల్లోకి రానున్నది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నిర్వహించనున్నారు. 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమై.. మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 286 వార్త వేదిక సూర్య || శుక్రవారం, 13 మార్చి, 2026 ||

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెల రోజులుపని చేయండి



(మొదటి పేజీ తరువాయి)

తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ యాప్ గురించి ఇటీవలే ఓ డాక్టర్ తనకు వివరించారని, ఈ తరహా నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం స్వాగతిస్తుందని చెప్పారు. వైద్యం అనేది యాంత్రికంగా చేసేది కాదని, పేదలకు మానవత్వంతో చికిత్స చేసినప్పుడే ఆస్పత్రులు, వైద్యులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. దేశంలో హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని, కొవిడ్ వ్యాక్సిన్లలో మూడు ఇక్కడి జినోమ్ వ్యాలీలో తయారవడం గర్వకారణమని తెలిపారు. ఆరోగ్య పరంగా తెలంగాణ ఎంతో ముందు ఉందని సీఎం రేవంత్ చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి మెరుగైన వైద్యం కోసం తెలంగాణకు ఏటా 8-10 లక్షల మంది రోగులు వస్తున్నారని తెలిపారు. వీరిలో విదేశీయులు 2 లక్షల మంది ఉంటున్నారన్నారు. ఎయిర్ కనెక్టివిటీ బాగుంటే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఆ దిశగా కేంద్ర పౌర విమానయాన శాఖతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. పశ్చిమాసియా, పొరుగు దేశాల నుంచి నేరుగా హైదరాబాద్‌కు విమానాలు ఉంటే వైద్య పర్యాటకం మరింత పెరుగుతుందని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 20 ఏళ్ల ఆరోగ్యశ్రీ సమాచారాన్ని విశ్లేషించి, ఏయే ప్రాంతాల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. క్యాన్సర్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించామని, డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించుకొని ఆయన సలహాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ కోసం దాదాపు రూ.1800 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలు పెంచేందుకు, కొత్తగా మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి కాలంలో వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు చెప్పారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు జీవిత బీమా కల్పించాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. విద్యావిధానంలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్యను పాఠశాలల్లోనే అందించేలా చర్యలు తీసుకోబోతున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠశాల విద్యలోనే ఇంటర్మీడియట్ విద్యను కలిపేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసి భోజన వసతితో పాటు రవాణా సౌకర్యం కూడా అందించే ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యం కోసం స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విద్య అందించగలిగితే సంక్షేమ పథకాలను ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. విద్య, వైద్యం, సామాజిక భద్రతపై తమ ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని, ఆ ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. దాదాపు 90 శాతం వైద్యచికిత్సలు జిల్లా స్థాయిలోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కాగా, ముఖ్యమంత్రి పిలుపుకు మెడికవర్ హాస్పిటల్స్ ఈడీ డాక్టర్ ఎ.శరత్‌రెడ్డి స్పందించారు. తామందరం ఒక నెల పాటు ముఖ్యమంత్రి కోరినట్లుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయడానికి సిద్ధమేనన్నారు. ముఖ్యమంత్రి ఆశయాల్లో మెడికవర్ భాగస్వామిగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దూరదృష్టితో ప్రత్యేక వైద్య సేవలను అందించేలా ఆస్పత్రులను తీర్చిదిద్దడం వల్ల తాము కూడా మెరుగైన వైద్య సేవలను అందించడానికి పోటీ పడాల్సి వస్తోందన్నారు. డిజిటైజేషన్ ఆలోచన అద్భుతమని, రాబోయే మూడు నాలుగేళ్లలో ఆరోగ్య సంరక్షణ పరంగా తెలంగాణ అగ్రగామిగా నిలిచేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఎండీ అనిల్‌కృష్ణ మాట్లాడుతూ.. హైదరాబాద్ వాసులకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించామన్నారు.




## తెలుగు సినిమా హాలీవుడ్‌తో పోటీపడాలి: సీఎం

తెలుగు సినిమా హాలీవుడ్‌తో పోటీపడాలని, హాలీవుడ్ సినిమాల చిత్రీకరణ కూడా మన హైదరాబాద్‌లో జరుపుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. భవిష్యత్తులో అల్లు అర్జున్ హాలీవుడ్‌లోనూ రాణించాలన్నారు. 'అవతార్' లాంటి సినిమాలను టాలీవుడ్‌లోనూ నిర్మించాలని వ్యాఖ్యానించారు. గురువారం కోకాపేటలో 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ''అల్లు కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నేను సినీ అభిమానిని. మన దేశంలో సినిమా సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. టెక్నాలజీ పరంగా సినిమాని ఎంత బాగా తీసినా వాటికి తగ్గ స్క్రీన్లు లేకపోతే వృథా. డాల్బీ విజన్‌తో వందలాది మందితో కలిసి కూర్చొని సినిమా చూస్తే ఆ ఆనందమే వేరు. సినీ రంగంలో సాంకేతికంగా సూపర్ స్టార్ కృష్ణ ఎన్నో ప్రయోగాలు చేశారు. నేను ఆయన అభిమానిని. నేను లారీలో వనపర్తికి వెళ్లి సినిమాలు చూసేవాడిని. మధ్యతరగతి ప్రజలపై ప్రభావం చూపే మాధ్యమం సినిమా. తెలంగాణ ప్రభుత్వం సినీ పరిశ్రమను గొప్ప పరిశ్రమగా గుర్తిస్తోంది''అని రేవంత్ చెప్పారు. 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు, దేశానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరఫున సినీ పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తామని చెప్పారు.

# విచారణ ముగిస్తున్నాం

న్యూఢిల్లీ: తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై విచారణను సుప్రీం కోర్టు ముగించింది. అయితే, అనర్హత పిటిషన్లపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన ఆర్డర్ కాపీలను 24 గంటల్లోగా తమకు అందజేయాలని తెలంగాణ స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. తెలంగాణలో బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి సహా మరికొందరు, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్ ద్విసభ్య ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. స్పీకర్ కార్యాలయం, తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, ముకుల్ రోహిత్గీ, నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్ల అంశంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలన్నింటినీ పాటించామని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 10 మంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి స్పీకర్ సమగ్ర విచారణ నిర్వహించారని, అన్ని పిటిషన్లపైనా తుది తీర్పు వెలువరించారని తెలిపారు. ఈ పిటిషన్లకు సంబంధించి ఇక విచారించడానికి ఏమీ లేదని వెల్లడించారు. ఈ వాదనలపై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ తీర్పు కాపీలు, విచారణ సమయంలో నమోదు చేసిన వాంగ్మూలాలు, ఇతర పత్రాలను తమకు ఇవ్వలేదని వివరిం చారు. తాము మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తామని సంబంధిత పత్రాలు ఇవ్వడం లేదని తెలిపారు. కనీస పత్రాలు కూడా లేకుండా తాము హైకోర్టుకు ఎలా వెళతామని, కావాలనే కాలయాపన చేస్తున్నారని విన్నవించారు. అసలు ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుని స్పీకర్ తీర్పులు ఇచ్చారో తెలుసుకోవాల్సిన అవసరం తమకు ఉందన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. చట్టప్రకారం పిటిషనర్లకు ఇవ్వాల్సిన పత్రాలను ఎందుకు ఇవ్వడం లేదని స్పీకర్ కార్యాలయాన్ని ప్రశ్నించింది. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించింది. స్పీకర్ కార్యాలయం ఆయా పత్రాలను పిటిషనర్లకు అందజేయాలని ఆదేశించింది. అలాగే, శుక్రవారంలోగా ఆర్డర్ కాపీలను, నాలుగు రోజుల్లో వాంగ్మూలాలు, ఇతర డాక్యుమెంట్లను తమకు అందజేయాలని స్పీకర్ కార్యాలయానికి స్పష్టం చేసింది. అలాగే, కోర్టు ధిక్కరణ, అనర్హత వేటు తదితర అంశాలకు సంబంధించిన నాలుగు పిటిషన్లపై విచారణను ముగిస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

# రైతు భరోసా రాక రైతులు అప్పుల పాలవుతున్నారు

- అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు
- బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు ఆవేదన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను సమాయానికి ఇవ్వడం లేదని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. యాసంగి పంట రైతు భరోసా రాక రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికు రామచందర్ రావు బహిరంగ లేఖ రాశారు. రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, రైతు భరోసాను పెంచకుండానే రూ.12 వేలకే పరిమితం చేశారని విమర్శించారు. ప్రాజెక్టుల నీళ్లు కాల్వలకు రాక పంటలు ఎండిపోతున్నాయని, అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో విద్యార్థులకు ఇబ్బంది తప్పట్లేదని, ప్రభుత్వ దవాఖానాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజల సమస్యలపై మాట్లాడే బాధ్యతను విస్మరించారని రామచందర్ రావు పేర్కొన్నారు.

# ప్రతీకారం తీర్చుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఒక ప్రెజెంటర్ వినిపించారు. హార్ముజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు. మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మొజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే లెబనాన్, ఇరాక్, యెమెన్‌తో సహా ఈ ప్రాంతంలోని మిత్ర సాయుధ సమూహాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## హార్ముజ్ దాటి భారత్ చేరిన తొలి ఆయిల్ ట్యాంకర్

ముంబై: అమెరికా, ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే ఇరాన్ ఆధీనంలోని హార్ముజ్ జలసంధిని ఒక ఆయిల్ ట్యాంకర్ సురక్షితంగా దాటింది. క్షిపణులు, డ్రోన్ దాడుల నుంచి తప్పించుకుని భారత్ చేరుకున్నది. లైబీరియా జెండా కలిగిన చమురు ట్యాంకర్ షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ బుధవారం ఉదయం ముంబై పోర్ట్‌కు చేరుకున్నది. మార్చి 1న సౌదీ అరేబియాలోని రాస్ తనురా ఫిప్‌యార్డ్ నుంచి ఇది బయలు దేరింది. 1,35,335 మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌ను భారత్‌కు దిగుమతి చేసింది. కాగా, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించింది. తమ అనుమతి లేకుండా ఈ మార్గంగుండా వెళ్లే నౌకలపై దాడులు చేస్తామని హెచ్చరించింది. దీంతో హార్ముజ్ జలసంధికి ఇరువైపులా అనేక ఆయిల్ ట్యాంకర్లు, కార్గో షిప్‌లు నిలిచిపోయాయి. మరోవైపు అమెరికాతో సహా పలు దేశాలకు చెందిన కొన్ని ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఇలాంటి యుద్ధ పరిస్థితుల్లో లైబీరియా ఆయిల్ ట్యాంకర్ చాకచక్యంగా హార్ముజ్ జలసంధిని దాటింది. ముంబై పోర్ట్‌లోని జవహర్ ద్వీప్ టెర్మినల్‌కు బుధవారం ఉదయం సురక్షితంగా చేరుకున్నది. దేశంలో చమురు సంక్షోభం నెలకొన్న తరుణంలో తొలి ఆయిల్ ట్యాంకర్ భారత్ చేరడం ఊరట నిచ్చింది.

# 15 నుంచి ఒంటిపూట బడి

(మొదటి పేజీ తరువాయి)

34 రోజులపాటు జరగనున్నాయి. మొదట ప్రభుత్వం పదో తరగతి పరీక్ష కేంద్రాలు కలిగిన పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని నిర్ణయించింది. దీనిపై ఉపాధ్యాయ, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో పరీక్షలు ఉన్న రోజుల్లోనే మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్కూళ్లు నడపాలని నిర్దేశించింది. దీంతో పరీక్షలు లేని రోజుల్లో యథావిధిగా ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు తరగతులు కొనసాగుతాయి. కాగా, ఒంటిపూట బడిని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించింది.

# మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

పంపకాల్లో ఎస్సీలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తుల్లో ఎస్సీల తరపున కవ్వంపల్లి సూచించిన వారికి ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడంలో ప్రాధాన్యం ఉంటుందన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతానికి పెంచాలన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ తనకు మంత్రిపదవి రావడానికి మందుల సామేలే కారణమన్నారు. మాదిగ ఎమ్మెల్యేలనందరినీ ఢిల్లీకి తీసుకెళ్లింది ఆయనేనన్నారు. ఈ విషయమై తలెత్తిన ఇబ్బందిని సంపత్‌కుమార్ పరిష్కరించారని చెప్పుకొచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీల సమస్యలను సర్కారు దృష్టికి తేవాలని కవ్వంపల్లిని కోరారు. దేశ ఐక్యతకు పాటు పడేది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు.

# లిక్కర్ స్కామ్ కేసులో కవితకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ చేపట్టాలని వ్యాఖ్యానించిందని పేర్కొన్నారు. నోటీసుల ఆధారంగా ఈనెల 16న విచారణకు హాజరవుతానన్నారు. ఈ విషయంపై తమ లీగల్ టీమ్‌తో చర్చలు జరుపుతున్నానని, న్యాయం గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందని కవిత వెల్లడించారు. కాగా, ఈ కేసుకు సంబంధించి గతంలో నేరారోపణలు ఎదుర్కొన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆడిటర్ బుచ్చిబాబు, రామచంద్ర పిళ్లై, శరత్ చంద్రారెడ్డి, బోయిన్‌పల్లి అభిషేక్‌లకు సైతం హైకోర్టు జారీ చేసిన నోటీసులను సీబీఐ అధికారులు అందచేశారని సమాచారం. 16వ తేదిన తాము వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ఉంటుందని, హాజరుకాని పక్షంలో ఎక్స్‌పార్టీ విచారణ సాగుతుందని నోటీసులో స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ అభియోగాలు నిరాధారంగా ఉన్నాయని రౌజ్ అవెన్యూ కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఆ తీర్పును సీబీఐ హైకోర్టులో సవాలు చేసిన క్రమంలో ఈ కేసులో నిందితులంతా వేర్వేరుగా తమ వాదనలను వినిపించాల్సి ఉంటుంది.

# యుద్ధం ఎఫెక్ట్.. రాష్ట్రంలో గ్యాస్ కష్టాలు!

- కొనసాగుతున్న వాణిజ్య సిలిండర్ల కొరత
- పలుచోట్ల బ్లాక్‌లో విక్రయం
- హైదరాబాద్‌లో రూ.6వేలు పలికిన ధర
- అధికమైన డొమెస్టిక్ సిలిండర్ల బుకింగ్‌లు




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ ప్రభావంతో మొదలైన గ్యాస్ కొరత రాష్ట్రంలో రోజురోజుకి పెరుగుతోంది. ముఖ్యంగా వాణిజ్య సిలిం డర్ల సరఫరా చాలా చోట్ల నిలిచిపోయింది. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాపై ప్రస్తుతం ఎలాంటి ప్రభావం లేకున్నా.. ముందుజాగ్రత్తగా చాలా మంది సిలిండర్ బుక్ చేసుకుంటున్నారు. దీంతో బుకింగ్‌ల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. ఆన్‌లైన్, ఫోన్ లైన్‌లు సరిగా పని చేయకపోవడంతో జనం గ్యాస్ ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. దీంతో బుకింగ్‌కు సిలిండర్ డెలివరీకి మధ్య ఉండే వ్యవధిని ఏజెన్సీలు పెంచేశాయి. గ్యాస్ నిల్వలు నిండుకున్నాయని చెప్పగా.. వినియోగదారులు నిర్వాహకులతో ఘర్షణలకు దిగుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్లలో వాణిజ్య సిలిండర్ల కొరత ఐదు రోజులుగా తీవ్రంగా ఉంది. చాలా చోట్ల సరఫరా ఆగిపోయింది. కొన్ని చోట్ల వాణిజ్య సిలిండర్‌ను రూ.6వేలుకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల డెలివరీ ఆలస్యమవుతుండడంతో గ్యాస్ ఏజెన్సీల వద్ద గురువారం జనం బారులు తీరారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఏజెన్సీల వద్ద ఉదయం నుంచే జనం క్యూ కట్టారు.

# రాష్ట్రంలో పీపీపీ పద్ధతిని ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)

హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని స్పష్టం చేశారు. పోలీసు శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) వినియోగాన్ని పెంచుతున్నామన్నారు. కాగా, 41 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల(జీసీసీ)తో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి దుదిళ్ల శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా అన్నారు. డేటా సెంటర్లలో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు.

# 2050 నాటికి 556 కి.మీ. మెట్రో..

(మొదటి పేజీ తరువాయి)




336.4 కి.మీ. మేర విస్తరించనున్నారు.ఈ భారీ మౌలిక సదుపాయాల కల్పన కోసం సుమారు 4 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని అంచనా వేశారు. ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు మూసి నదిపై కొత్తగా 29 వంతెనలను నిర్మించను న్నారు. పాదచారుల కోసం 120 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, 75 గ్రేడ్ సెపరేటర్లు, 34 రోబ్ లు, 16 రూబ్ లను ప్రతిపాదించా రు.ట్రాన్సిట్ ఫస్ట్ విధానమే మా ప్రాధాన్యత. మెట్రో ఫేజ్-II విస్తరణతో పాటు, లాస్ట్ మైల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తాం. ఈ ప్రణాళికను రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) వరకు విస్తరిస్తాం అన్నారు. కేవలం రోడ్లు, రైళ్లు మాత్రమే కాకుండా.. 2050 నాటికి బ్లూ మరియు గ్రీన్ మాస్టర్ ప్లాన్ ద్వారా పర్యావరణ హితమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. నగర శివారు ప్రాంతాలను కలుపుతూ కొత్త హైవేలు, ఆర్టీరియల్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. దీని వల్ల 2050 నాటికి రోడ్ నెట్‌వర్క్ 19,352 లేన్-కిలోమీటర్లకు చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో రవాణా కమిషనర్ కె. ఇలంబరిథి, టిజిఐఐసి ఎండీ కె. శశాంక, జాయింట్ సిపి (ట్రాఫిక్) జోయెల్ డేవిస్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షకు వెళ్తూ ఇద్దరు విద్యార్థుల మృతి

- మృతులు కొత్తూరు వాసులు
- పెద్ద షాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

శంషాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

శంషాబాద్‌లోని ప్రైవేట్ కాలేజీలో పరీక్ష రాయడానికి షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ పెద్ద షాపూర్ వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు.

# మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు

మెదక్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

అక్రమ సంబంధాల నేపథ్యంలో జరిగిన దారుణ ఘటన మెదక్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. సంబంధానికి అడ్డుగా మారిందనే కారణంతో ఓ మహిళను ప్రణాళికాబద్ధంగా చంపిన ఘటన కలకలం రేపింది. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొడుపాక గ్రామానికి చెందిన సులోచన (35) భర్త చనిపోవడంతో ఒంటరిగా జీవిస్తోంది. ఆమె మెదక్‌లో భవన నిర్మాణ పనులకు వెళ్తుండగా అక్కడ మేస్త్రిగా పనిచేస్తున్న రాజుతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం తర్వాత వివాహేతర సంబంధంగా మారింది. అయితే అదే సమయంలో రాజుకు బాలీ అనే మరో మహిళతో కూడా సంబంధం ఉండటంతో గొడవలు మొదలయ్యాయి. రాజు బాలీతో సన్నిహితంగా ఉండటాన్ని సులోచన భరించలేక తరచూ గొడవ పడేది. దీంతో తమ సంబంధానికి అడ్డుగా మారుతున్న సులోచనను తొలగించాలనే కుట్రను రాజు, బాలీ పన్నారు. మార్చి 9న మద్యం తాగుదామని నమ్మించి సులోచనను బైక్‌పై తీసుకెళ్లి ఏడుపాయల ఆలయం సమీపంలోని చెలిమేకుంట అనే నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. అక్కడ ముగ్గురూ కలిసి మద్యం సేవించిన తర్వాత సులోచన మత్తులోకి వెళ్లగానే కర్రతో విచక్షణారహితంగా దాడి చేసి చం*పేశారు. ఆ తర్వాత ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దొంగల దాడిలా చూపించి తప్పించుకోవాలని ప్రయత్నించారు. అయితే ఘటనాస్థలంలో లభించిన ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితులు రాజు, బాలీని అరెస్ట్ చేశారు.

# ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

- 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అవగాహన

మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య)-మార్చి 12:

జిల్లాలో ప్రజాపాలనను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యచరణ ప్రణాళిక" పై ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మహబూబ్నగర్ జిల్లా పాలకొండ గ్రామ పరిధిలోని అనంత మారుతి గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర శాసనసభ సభ్యుడు మధుసూదన్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆయన అన్నారు.





# ప్రజాపాలనలో పల్లెల్లో ప్రగతి పరుగులు

- చింతపల్లి మండలానికి 36 మహిళా సమాఖ్య సంఘ భవనాలు
- నేనావత్ బాలు నాయక్




దేవరకొండ మార్చి 12 (వార్త వేదిక సూర్య ):
చింతపల్లి మండలంలోని దేన్య తండా, బోత్య తండా, బాలాజీ తండా, చింతపల్లి, ధైర్యపురి తండాలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో 10.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామం నుండి మల్లపురాజుపల్లి వరకు 4కోట్ల 75లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గొడ్డటి మల్లమ్మ రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. చింతపల్లి మండలంలోని బాలాజీ తండా, చింతపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. చింతపల్లి మండల పరిధిలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత దేవాలయాన్ని దర్శించుకోవడం జరిగింది. కర్మేడ్ గ్రామ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ గణపతి, సురమంబ, కంటమహేశ్వర, రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించేందుకు బీటి మరియు రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

### పేదోడి గుండెల్లో సంతోషం నింపుతాం

ఇందిరమ్మ ఆశయాలతో నడుస్తున్న ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలనే లక్ష్యంతో,రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 4.5 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నాం. ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాదు, పేదవాడి సొంతింటి కల సాకారం ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## మైలార్‌దేవ్‌పల్లిలో నరకప్రాయంగా మారిన దుర్గానగర్ రోడ్లు

- పొంగుతున్న డ్రైనేజీతో భక్తులు, బస్తీవాసుల అవస్థలు
- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ అధికారులు.. రోగాల బారిన పడుతున్నామని ఆందోళన



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ బస్తీవాసులు డ్రైనేజీ సమస్యతో అల్లాడిపోతున్నారు. స్థానిక దుర్గామాత ఆలయ సమీపంలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్లపైనే పొంగి పొర్లుతోంది. మురికి నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో అటు భక్తులు, ఇటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఆలయం వెళ్లే భక్తులు దర్శించుకునే దుర్గామాత ఆలయం వద్దే డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన ఆలయానికి వెళ్లే దారిలో మురికినీటిలో నడవాల్సి వస్తోందని, దీనివల్ల ఆలయ ప్రాంగణం అపరిశుభ్రంగా మారుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు ఒకేచోట నిల్వ ఉండటంతో బస్తీ అంతటా దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు దోమల ఉధృతి పెరగడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు ఒకేచోట నిల్వ ఉండటంతో బస్తీ అంతటా దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు దోమల ఉధృతి పెరగడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గంధంగూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం క్వార్టర్స్ పునర్నిర్మాణానికి వినతి



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 (వార్త వేదిక సూర్య ) :
గ్రేటర్ హైదరాబాద్ 123 డివిజన్ పరిధిలోని గంధంగూడలో ఉన్న జేఎన్ఎన్ యూఆర్ఎం క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకొని కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. శిథిలావస్థకు చేరుకున్న క్వార్టర్స్‌ను పునర్నిర్మించి కాలనీవాసులకు సురక్షిత నివాసాలు కల్పించాలని కోరుతూ గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులు అందరూ కలిసి ఒక తీర్మానం చేసి పంపిస్తే ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి వీలైనంత త్వరగా బాధితులకు కొత్త అపార్ట్‌మెంట్లు నిర్మించి అందించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, రాంప్రసాద్, గణేష్, శ్రీనివాస్, హరీష్ గౌడ్ తదితరులు మరియు బాధిత కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాలకు ఎంపికలు

### 14న శివరాంపల్లి పాఠశాలలో దేహదారుఢ్య పరీక్షలు

### రాజేంద్రనగర్ మండల విద్యార్థులకు అవకాశం



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాలకు సంబంధించి రాజేంద్రనగర్ మండల స్థాయి ఎంపికలు ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, జోనల్ ఇంచార్జ్ కె. గాంగ్య నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల వివరాలు:వచ్చే శనివారం (మార్చి 14) ఉదయం 9 గంటలకు శివరాంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభ మవుతాయి. అర్హతలు: ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. విద్యార్థులు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించి ఉండాలి. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మాత్రమే ఎంపికలకు అనుమతిస్తారు. తీసుకురావాల్సిన పత్రాలు: ఎంపికలకు వచ్చే విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ మరియు 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాల్సి ఉంటుంది. నిర్వహించే పరీక్షలు: విద్యార్థులకు 30 మీటర్ల స్ప్రింట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కేజీ మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగుతో పాటు ఎత్తు, బరువు కొలతలను పరీక్షించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## బీదల బస్తీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ



సికింద్రాబాద్, మార్చి 12(వార్త వేదిక సూర్య)
బీదలబస్తీలో కలుషిత నీరు వస్తున్నదని స్థానిక ప్రజ లు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకురాగా ఆమె వెంటనే స్పందించారు. సమస్య తీవ్ర తను గుర్తించిన జలమండలి అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కలుషిత నీటి కారణంగా ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, తక్షణమే సమస్యను పరిష్కరిం చాలని సూచించారు. పైపులైన్‌లను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాల ని జలమండలి అధికారులకు ఆదేశించారు.ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ సామల హేమ అధికారులను కోరారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులకు వినతి పత్రం అందజేసిన నీరుడు శేఖర్ ముదిరాజ్



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ) :
కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధిలోని దర్గా కలీజ్ ఖాన్ ప్రాంతంలో ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీరు కలుషితంగా వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సమస్యపై స్థానిక వాసులతో కలిసి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) డివిజనల్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే ఈ సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని, లేదంటే స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు దర్గా కలీజ్ ఖాన్ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో తాగునీటి సమస్య.. అధికారిని కలిసిన బీజేపీ నాయకుడు పవన్ సాయి



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ) :
జీహెచ్ఎంసీ కిస్మత్‌పూర్ డివిజన్-122 పరిధిలోని కిస్మత్‌పూర్ గవర్నమెంట్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ సీనియర్ నాయకులు నీరుడు పవన్ సాయి గురువారం హెచ్ఎండబ్ల్యూఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహార్ అలీని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆయన అధికారికి వివరించారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహార్ అలీ సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అత్తాపూర్‌లో గంజాయి విక్రయానికి యత్నం

### ఇద్దరు అరెస్ట్, 1.743 కిలోల గంజాయి స్వాధీనం



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ) :
హైదరాబాద్ అత్తాపూర్ ప్రాంతంలో గంజాయి విక్రయానికి యత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 1.743 కిలోల డ్రై గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ టి. జయరాజ్కు మార్చి 11న మధ్యాహ్నం సమయంలో అత్తాపూర్‌లోని పిల్లర్ నంబర్ 254 సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయి స్తున్నారనే నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, పంచ్ సాక్షులు మరియు క్లూస్ టీమ్‌ను సమాచారం అందించి అక్కడికి వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 3:40 గంటల సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, ఎరుపు --తెలుపు రంగు క్యారీ బ్యాగ్‌లో టేప్‌తో కప్పిన ప్యాకెట్‌లో 1.743 కిలోల డ్రై గంజాయి లభించింది. అరెస్ట్ అయిన వారు మహారాష్ట్ర రాష్ట్రంలోని అకోలా నగరానికి చెందిన షేక్ షోయబ్ అలియాస్ చేతన్ (22) మరియు మొహమ్మద్ నదీమ్ (19) గా గుర్తించారు. వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు (షియోమీ, వివో) విలువ సుమారు రూ. 25,000 స్వాధీనం చేసుకున్నారు. వారి విచారణలో మహారాష్ట్రకు చెందిన షేక్ ఆల్తు, ఒబైద్ లాలా, షేక్ అర్సలాన్, యూసుఫ్, అమర్, సోహైల్, షేరా అనే వ్యక్తుల నుంచి సుమారు 6 కిలోల గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆ వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)(ii)(బి) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ ఎన్. నిరంజన్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.




## రాజేంద్రనగర్‌లో గ్యాస్ కష్టాలు

### నిలిచిపోయిన సరఫరా, ఆందోళనలో వినియోగదారులు



మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ) :
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో గత కొన్ని రోజులుగా గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. బుకింగ్ చేసుకున్నప్పటికీ సిలిండర్లు సకాలంలో అందకపోవడంతో సామాన్య ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో చింతల్‌మెట్ వద్ద ఉన్న అగ్ని ధ్వచ్ ఇండియన్ గ్యాస్ సర్వీస్ గోదాం వద్ద గురువారం ఉదయం వినియోగదారులు భారీగా తరలివచ్చారు. గ్యాస్ ఎప్పుడు వస్తుందో తెలియక గంటల తరబడి బారులు తీరి వేచి చూస్తున్నారు. ఈ సమస్యపై ఏజెన్సీ ప్రతినిధి కుమార్ గౌడ్ వివరణ ఇస్తూ.. కంపెనీ నుండి గ్యాస్ లోడ్లు రావడంలో జాప్యం జరుగుతోందని, ఆ కారణంగానే స్థానికంగా సరఫరా చేయలేక పోతున్నామని తెలిపారు. కంపెనీ నుండి స్టాక్ ఏ విధంగా అందుతుందో, అదే క్రమంలో వినియోగదారులకు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్యాస్ నిల్వలు లేకపోవడంతో ప్రస్తుతం కొత్త బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఏజెన్సీ యాజమాన్యం వెల్లడించింది. సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే వార్తలను ఆయన ఖండించారు. మేనేజర్లు, సిబ్బంది అంతా ఈ విషయంలో కఠినంగా ఉన్నారని, పారదర్శకంగానే పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ కొరతపై ఇప్పటికే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, స్టాక్ రాగానే బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు వినియోగదారులు సహకరించాలని ఏజెన్సీ కోరింది.






# రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడల్లో సత్తా చాటిన పీఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ శివరాంపల్లి విద్యార్థులు



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 (వార్త వేదిక సూర్య) :**
సరూర్‌నగర్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో పీఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ శివరాంపల్లి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు బహుమతులు గెలుచుకున్నారు. జిల్లాలోని 37 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో కబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహుమతి, కబడ్డీ బాలుర విభాగంలో మొదటి బహుమతి, ఖో–ఖో బాలుర విభాగంలో ద్వితీయ బహుమతిని పీఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ శివరాంపల్లి విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ పీఎం శ్రీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం సరైన విధంగా వినియోగించుకోవాలని సూచించారు. క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ చూపించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఉదయం పాఠశాల ప్రార్థనలో ప్రధానోపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు. పీఎం శ్రీ నిధుల ద్వారా విద్యార్థులకు క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు, లాంగ్ జంప్ పిట్ వంటి సదుపాయాలు కల్పించేందుకు అవకాశం కలిగిందని తెలిపారు. ఈ క్రీడల ద్వారా విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనే అవకాశాలు ఉంటాయని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు: కబడ్డీ (బాలురు): పి. లక్ష్మణ్ (10వ తరగతి), సాయి కుమార్ (10వ తరగతి), జశ్వంత్, అరుణ్. కబడ్డీ (బాలికలు): సభ అన్సారీ (10వ తరగతి), కీర్తన (9వ తరగతి). వాలీబాల్ (బాలురు): చేతన్ (10వ తరగతి), సిద్ధి వినాయక్ (10వ తరగతి) ఖో–ఖో (బాలురు): రిషి (10వ తరగతి), సూరజ్ ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి కె. గాంగ్య నాయక్, పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు కే. సుదర్శన్, సరళమ్మ, వెంకటయ్య, నరసింహచారి, జనార్దన్ చారి, స్టాఫ్ సెక్రటరీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ప్రజలు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీను సద్వినియోగం చేసుకోవాలి

**తాటికోల్ గ్రామ సర్పంచ్ చలమల విజయ్**



**దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ మండల పరిధిలోని తాటి కోల్ గ్రామా సర్పంచ్ చలమల విజయ్ ఆధ్వర్యంలో గురువారం యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి భీమా ఇన్సూరెన్స్ పాలసీ గురించి గ్రామంలో యూనియన్ బ్యాంక్, సిఎస్పి, సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చలమల విజయ్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారు ప్రతి ఒక్కరు వృద్ధులు వికలాంగులకు మేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పెన్షన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పాలసీలు గురించి గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే 2 లక్షల రూపాయల ప్రమాద భీమా లభిస్తుందని ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే మీ తరువాత మీ కుటుంబ సభ్యులకు భీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే 2 లక్షల రూపాయల ప్రమాద భీమా లభిస్తుంద న్నారు. ఈ పథకం 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే మీ తరువాత మీ కుటుంబ సభ్యులకు దుర్ఘటన స్థాయి, వైకల్యం కూడా భీమాలో ఉంటాయని గ్రామ ప్రజలకు సూచించారు. భీమా అనేది అనుకోని ప్రమాదాలు మరణం లేదా అనారోగ్యంతో మరణించిన వారికీ ప్రీమియం చెల్లించడం ద్వారా పాలస దారుడు తన కుటుంబాన్ని ప్రధానంగా జీవిత బీమా ఆరోగ్య బీమా చెలించాబడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ రాపర్తి వినయ్ కుమార్, అసోసియేట్ లక్ష్మణ్, యూనియన్ బ్యాంక్ సిఎస్పి శ్రీశైలం గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వీరేశంకి వినతి



**నల్లగొండ బ్యూరో, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కి వినతి పత్రం అందజేశారు. రానున్న శాసనసభ బడ్జెట్ సమావేశంలో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి అర్హులైన నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డివైఎఫ్ఐ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు, కన్నెబోయిన వీరేష్, సరికొండ శివ, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







# పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**డిఎస్పీ శివరాంరెడ్డి**

**నల్లగొండ బ్యూరో, మార్చి 12 (వార్తా వేదిక సూర్య )**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టిఎన్జీవో భవనంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని పొమ్ము చేయకుండా విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 14వ తారీఖున జరగబోయే పదోతరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా భయపడకుండా నిర్భయంగా పరీక్షలను రాయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో నల్గొండ జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆ విధంగా విద్యార్థులు దృఢ సంకల్పంతో పరీక్షలకు హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది. విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని బట్టి చదలు చదవకుండా ఉండాలని కోరారు. విద్యార్థుల శ్రమ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని గుర్తు చేశారు. పరీక్షల సమయంలో సెల్ ఫోన్లు టీవీలకు సోషల్ మీడియాకు మరియు ఎలాంటి ఆలోచనలు లేకుండా ఎంతో ప్రశాంతతతో పరీక్షలను రాయలన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఐఏఎస్ ఐపిఎస్ ఇంకా ఉన్నతమైన స్థానాల్లో మీరందరూ ఉండాలని కోరారు. భవిష్యత్తులో ఏ కాంపిటీటివ్ ఎగ్జామ్ రాయాలన్నా పదో తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగానే ఉద్యో గం పొందడానికీ ఆస్కారం ఉంటుందని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం నినాదంతో ఏర్పడి ఎప్పుడు విద్యార్థుల సమస్యల కోసం ఆందోళనలే కాకుండా పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు పరీక్షలకు హాజరు అయ్యేంతవరకు విద్యార్థుల వెన్నంటే వుండి విద్యార్థుల్లో మనోధైర్యం నింపిన ఎస్ఎఫ్ఐ సంఘాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజశేఖరరెడ్డి, ఎస్ లచ్చిరెడ్డి ఎంవిఆర్ స్కూల్ అధినేత రవికుమార్, వ్యాల్యూస్ కళాశాల అధ్యాపకులు శృజన్, టిఎన్జిఓ నాయకులు డిఐ రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మం పాటి శంకర్, ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల అలసత్వంతో సామూహిక సత్యనారాయణ వ్రతం రద్దు

**అనుమతి కోరుతూ సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ట్రస్ట్ ఫిర్యాదు**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 (వార్త వేదిక సూర్య) :**
సమాజ శ్రేయస్సు కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వి ఆర్ 4 సహాయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఉచిత పూజా సామాగ్రితో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించే సంకల్పం తీసుకున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు. గత జనవరి 16న ఇచ్చిన దరఖాస్తు ప్రకారం ఫిబ్రవరి 1న పూజా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించగా మున్సిపల్ సిబ్బంది కల్పించిన ఇబ్బందుల కారణంగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయా మని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 21న మరోసారి దరఖాస్తు చేసి మార్చి 14న వ్రతం నిర్వహించాలని నిర్ణయించామని, కానీ సంబంధిత మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అనుమతి రాకపోవడంతో ఆ కార్యక్రమాన్ని కూడా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అలాగే ప్రతి సంవత్సరం మాదిరిగానే ట్రస్ట్ తరఫున 9 ప్రాంతాల్లో ఉచిత మంచి నీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని రెండు నెలల క్రితం జనవరి 16న దరఖాస్తు సమర్పించినప్పటికీ మున్సిపల్ అధికారుల స్పందన లేకపోవడంతో ఇప్పటివరకు చలివేంద్రాలను ప్రారంభించలేకపోయామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్నింటిని వివరిస్తూ సంబంధిత దరఖాస్తుల ప్రతులను జతచేసి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు గురువారం రోజున వి ఆర్ 4 సహాయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున వ్రాతపూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ట్రస్ట్ చేపట్టిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని రాబోయే ఏప్రిల్ 2న విజయవంతంగా నిర్వహించేందుకు తక్షణమే అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ప్రజల ప్రయాణ సౌకర్యం దృష్ట్యా రహదారుల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కూడా మున్సిపల్ అధికారులు అవకాశం కల్పించాలని ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



## స్టైపెండ్ పెంపు కోసం పీజేటీఎస్‌ఏయూ విద్యార్థుల ఆమరణ దీక్ష

- రూ. 500 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్
- ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తున్న వర్సిటీ ఆమోదం
- విద్యార్థి సంఘాల భారీ మద్దతు





**మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 (వార్త వేదిక సూర్య) :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటీఎస్‌ఏయూ) కు చెందిన పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు తమ స్టైపెండ్ పెంపును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. విద్యార్థుల ప్రకారం గత ఒక సంవత్సరం నుంచి ధర్నాలు, నిరసనలు, వినతిపత్రాల ద్వారా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని తెలిపారు. యూనివర్సిటీ పరిపాలన ఇప్పటికే పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థుల స్టైపెండ్ పెంపును ఆమోదించి అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో అది ఇంకా అమల్లోకి రాలేదని చెప్పారు. ఈ పరిస్థితులతో తీవ్ర నిరాశకు గురైన పరిశోధక విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల దీక్షకు ఇతర విద్యార్థులు మరియు పలు సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నిరాహార దీక్షలో యూనివర్సిటీ స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్యదర్శి మనోజ్ కుమార్ గౌడ్, లోకేష్ ముదిరాజ్, వర్కింగ్ కమిటీ సభ్యులు మౌనిక మరియు సౌజన్య పాల్గొంటున్నారు. వీరు కేవలం స్టైపెండ్ పెంపు మాత్రమే కాకుండా యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. విద్యా, పరిశోధన రంగాలలో నాణ్యతను పెంచి తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడాలని కోరుతున్నారు. విద్యార్థులు డిమాండ్ నెరవేర్చే వరకు మా దీక్ష కొనసాగుతుంది అని స్పష్టం చేశారు.

## పదో తరగతి పరీక్షలకు రాజేంద్రనగర్ సర్వం సిద్ధం

- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు
- మండలంలో 22 కేంద్రాలు.. హాజరుకానున్న 5,080 మంది విద్యార్థులు



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 (వార్త వేదిక సూర్య) :**
రాజేంద్రనగర్ మండల పరిధిలో మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి (ఎస్సెస్సీ) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మండ లంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏప్రిల్ 16 వరకు జరగనున్న ఈ పరీక్షలకు హాజరుకాను న్నారు. ఈ ఏడాది రాజేం ద్రనగర్ మండల వ్యాప్తం గా మొత్తం 5,080 మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 924 మంది, ప్రైవేట్ పాఠశాలల నుంచి 4,156 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం మండలంలో మొత్తం 22 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ (సి.ఎస్) మరియు ఒక డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ (డి.ఓ)ను బాధ్యులుగా నియమించారు. వీరితో పాటు మొత్తం 264 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో పాల్గొననున్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయి. మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం అరగంట ముందుగా ఉదయం 9:00 గంటలకు చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయేందుకు తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. పరీక్షల టైమ్ టేబుల్ ప్రకారం మార్చి 14న తెలుగు (ప్రథమ భాష), మార్చి 18న హిందీ (ద్వితీయ భాష), మార్చి 24న ఇంగ్లీష్, మార్చి 28న గణితం, ఏప్రిల్ 02న భౌతిక శాస్త్రం, ఏప్రిల్ 07న జీవ శాస్త్రం, ఏప్రిల్ 13న సాంఘిక శాస్త్రం పరీక్షలు జరుగుతాయి. ఉగాది (మార్చి 19), రంజాన్ (మార్చి 21), శ్రీరామనవమి (మార్చి 27), గుడ్ ఫ్రైడే (ఏప్రిల్ 3) సందర్భంగా ప్రభుత్వ సెలవులు ఉన్నాయని అధికారులు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ సూచించారు.

## ఎన్‌పీఏ ముందు 500 గ్రాముల గంజాయి సరఫరా చేస్తుండగా యువకుడు అరెస్ట్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 (వార్త వేదిక సూర్య) :**
నేషనల్ పోలీస్ అకాడమీ ముందు గంజాయి సరఫరా చేస్తుండగా ఒక యువకుడిని మైలార్‌దేవరపల్లి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తరుణ్ శర్మ అనే యువకుడు సుమారు 500 గ్రాముల గంజాయిని సరఫరా చేయడానికి వచ్చిన సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులకు





చిక్కాడు. పోలీసులు తనిఖీ చేయగా అతని వద్ద నుంచి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వెంటనే యువకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## టిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వాడిత రమేష్‌ను కలిసిన చిలకమర్రి గ్రామ యువకులు

**దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య):**



గుడిపల్లి మండలం పరిధిలోని చిలక మర్రి గ్రామ పంచాయతీకి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చిలక మర్రి గ్రామ పంచాయతీ 3 వార్డు సభ్యులు అదసు రమేష్. జటమోని సురేష్. వెంకటేష్ యాదవ్. తిరుమల్ వెంకటయ్య అదశు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్

**దేవరకొండ మార్చ్ 12 (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణం లో శివ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సింధు–రాకేష్ చంద్ర వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజక వర్గ నాయకులు వద్య రమేష్ ఈ కార్యక్రమంలో కుంభ నరేశ్. రమేష్ పుల్ సింగ్ కోటేష్ జాగ్రు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.







# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంభించిన బిఅర్‌యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్**

దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య): గురువారం రోజున కొండమల్లెపల్లి మండల కేంద్రంలో యస్ పి యల్ 2 ఆర్గనైజేషన్ సభ్యులు నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను బి అర్ య స్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ మరియు కొండ మల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి తొ కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇరు జట్టులకు కరచాలనం చేశారు మరియు ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మార్చి 12 (వార్త వేదిక సూర్య): చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన బెల్లి వెంకన్న - బుచ్చమ్మ కుమారుడు వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కొండమల్లేపల్లి జనప్రియ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కొండమల్లేపల్లి మండలంలోని కొల్ ముంతల్ పహాడ్ గ్రామానికి చెందిన రామావత్ నీలా-పాండు గారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ బొడ్డికూర మహా లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య, లాలు నాయక్,రామావత్ శంకర్ లాల్, వాంకునావత్ మోతిలాల్, చింతల ఇద్దయ్య, మేడమోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎం హైటెక్ స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ



నల్లగొండ బ్యూరో, మార్చి 12 (వార్తా వేదిక సూర్య) నల్గొండ జిల్లా కేంద్రంలోని హైటెక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఎం హైటెక్ స్విమ్మింగ్ పూల్ను ఏఐఎంఐఎం హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ ఎఫెండి ప్రారంభించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆధునిక సదుపాయాలతో ఈ స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ స్విమ్మింగ్ పూల్‌ను మీర్జా మహమ్మద్ బేగ్ (ఆదిల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నల్గొండ పట్టణ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన ట్రైనర్ల ద్వారా పిల్లలు, యువతకు స్విమ్మింగ్ ట్రైనింగ్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిప్యూటీ మేయర్ ఆమర్, ఎంఐఎం కార్పొరేటర్లు మోయినా భాయ్, రఫీ ఉద్దీన్ హాజీ, నదీమ్, కాంగ్రెస్ కార్పొరేటర్లు సమద్, ఇబ్రహీం, ఇర్ఫాన్, ఖలీల్, మహబూబాబాద్‌కు చెందిన ఇంతియాజ్, ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రజియోద్దీన్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ యాక్టివ్ మెంబర్ మొహమ్మద్ అలీతో పాటు పలువురు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైటెక్ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ స్విమ్మింగ్ పూల్ పట్టణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అతిథులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవాని విజయవంతం చేయాలి


**నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి**



దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వయంగా స్థాపించిన సామాజిక విప్లవ సైన్యం 'ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్' (ఏఐఎస్ఎస్‌డి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మార్చి 13న జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆ సంస్థ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి పిలుపునిచ్చారు. 1924 మార్చి 13న బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆత్మగౌరవ రక్షణ కోసం, సామాజిక సమానత్వం కోసం ఈ క్రమశిక్షణతో కూడిన దళాన్ని ఏర్పాటు చేశారని, నేటితో ఈ సంస్థ విజయవంతంగా 99 ఏళ్లు పూర్తి చేసుకుని చారిత్రాత్మకమైన 100వ సంవత్సరంలోకి (శతాబ్ది వసంతం) అడుగుపెడుతుండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మరియు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని, సమత సైనిక్ దళ్ నీలి జెండాను ఆవిష్కరించి బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పునరంకితం కావాలని ఆయన కోరారు. అంటరానితనం, కుల వివక్ష లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా అంబేద్కర్ రూపొందించిన ఈ దళం శతాబ్ది ఉత్సవాలలో బహుజన మేధావులు, అంబేద్కర్ వాదులు, యువకులు దళితులు మైనార్టీ క్రిస్టియన్లు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి విజ్ఞప్తి చేశారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ మార్చి 12 (వార్త వేదిక సూర్య ): దేవరకొండ టౌన్‌లో సాయి శివ గార్డెన్‌లో కేతావత్ రవి, జ్యోతిల కూతురు సింధు-రాకెష్ చంద్ర వివాహ వేడుకల్లో మరియు దేవరకొండ మండల పరిధిలోని నసర్లభావి తండాలో ఇస్లావత్ శంకర్, దేవిల కూతురు దీవ్య శ్రీ -నాగేష్‌ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భీల్యానాయక్, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బాలు నాయక్, లక్ష్మణ్, గణేష్,మోహన్ కృష్ణ, జైపాల్‌నాయక్, నాగార్జున నాయక్ పాల్గొన్నారు.






## మింటు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య): చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంత పూరి తండా కు చెందిన బాణవత్ లక్ష్మణ్ నాయక్ మనుమడు,చింటు నాయక్ కుమారుడు మింటు జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం గౌడ్, నాదిరి రమెష్, కేతావత్ కిషన్ నాయక్,కేతావత్ శ్రీను నాయక్,పాష బాహి,గోవర్ధన్ ,మోహన్, బాలు నాయక్,రాంకోటి నాయక్,జగన్ నాయక్,రూప్ల నాయక్,జైపాల్ నాయక్,పరమేష్, నాగార్జున, మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అక్రమంగా గ్యాస్‌లను అమ్ముతున్న షాప్‌లపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు

దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య): 12.03.2026 నాడు గురువారం రోజున నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జిల్లా పౌర సరఫరా అధికారి పి వెంకటేష్ గారి ఆదేశాల మేరకు, మల్లేపల్లి గ్రామములో ని, హోటల్స్, ధాబాలు, రిఫీలింగ్ కేంద్రాలలో డోమెస్టిక్ సిలిండర్స్ అక్రమముగా వినియోగిస్తున్నవారి పై సివిల్ సప్లయస్ ఎన్ఫోరసెమెంట్ అధికారులు మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి 60 డోమెస్టిక్ సిలిండర్స్ ను సీజ్ చేసి, 6ఎ కేసు నమోదు చేయనైనది. ఈ దాడులలో పాల్గొన్న సివిల్ సప్లయ్స్ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్స్ సివిల్ సప్లయ్స్ యస్ డి ముబీన్, డీటీ సీ ఏస్ , ఎండీ ముక్తార్, ఏ . దీపక్, ఆర్ సైదులు గౌడ్, జ్యోతి రెవిన్యూ ఇన్స్పెక్టర్స్, ఏ సైదులు, కుమార్ రెడ్డి, టాస్కోర్స్ సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.






కొండమల్లేపల్లి మండలంలోని గాజీనగర్, కారోబార్ తండా సర్పంచ్ సర్దార్ తండ్రి నేనావత్ బాలు నాయక్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో నేనావత్ బాలు నాయక్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.

-దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య)







# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ మార్చి 12 (వార్త వేదిక సూర్య ): దేవరకొండ నియోజకవర్గంలో, హైదరాబాద్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ,బాలు నాయక్, లక్ష్మణ్, గణేష్, జైపాల్ నాయక్, నాగార్జున నాయక్ తదితరులు పాల్గొన్నారు.









# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకను విజయవంతం చేయండి

**కుమ్మర శాలివాహన సంఘం**

**కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము**

**దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
తొలి తెలుగు కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను జయప్రదం చేయాలని కొండమల్లేపల్లి మండల కుమ్మర శాలివాహన సంఘం కన్వీనర్ ఏరుకొండ రాము అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అరాధ్యదైవమైన శ్రీ శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో శుక్రవారం 13-3-2026 ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాగా కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ గారి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి మండల పరిధిలోని కుమ్మరి శాలివాహన సంఘం ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కుమ్మరి కులంలో పుట్టి 16వ శతాబ్దపు సుప్రసిద్ధ తెలుగు కవయిత్రిగా ఆమె పేరుందారని అన్నారు. 1440 నుండి 1536 సంవత్సరం వరకు 16వ శతాబ్దపు సుప్రసిద్ధ మహిళ కవిగా శ్రీకృష్ణదేవరాయల కాలంలో జీవించారని అన్నారు. సరళమైన మొల్ల రామాయణం తెలుగులో రచించారని అన్నారు. దైవాంశ సంభూతురాలు కావడంతో తొలి తెలుగు కవయిత్రిగా గుర్తింపు పొందారని అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి**

**వేములవాడ, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు గురువారం వేములవాడ పట్టణంలోని సినారె కళామందిర్ నుండి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం వరకు గ్రామపంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆయన పీఏ గోలి శ్రీనివాస్‌కు కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కూడా కార్మికులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కేసీఆర్, కేటీఆర్‌లకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన ధర్నా కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, కనీస వేతనం రూ.26 వేలుగా పెంచుతామని, ఇన్సూరెన్స్‌తో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వాటిపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులను రెండో పీఆర్సీలోకి చేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే అన్ని బెనిఫిట్స్ అందించాలని, విధుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చదువుకున్న మున్సిపల్ సిబ్బందిని సహాయ కార్యదర్శులుగా నియమించాలని చెప్పారు. అనేకసార్లు మున్సిపల్ శాఖ మంత్రి సీతక్క, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి తమ సమస్యలు వివరించినా స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని, న్యాయమైన సమస్యలను మాత్రమే పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు నిర్వహించడంతో పాటు కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశం, ప్రపంచంలో సంక్షోభం

**చింతామోహన్**

**తిరుపతి, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
మన దేశంలో, ప్రపంచంలో సంక్షోభం పరిస్థితులు కనిపిస్తోంది. ట్రంప్ ఒక పిచ్చివాడు. పిచ్చోడి చేతిలో రాయిలాగా ప్రపంచం చేరిపోయిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత చింతా మోహన్ అన్నారు. గురువారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. సెక్స్ రాకెట్ లో ప్రపంచదేశాధినేతలు ఇరుక్కున్నారు. ఎఫ్టీన్ అనే వ్యక్తి పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు, దేశాధినేతలకు ముండలను సప్లయ్ చేస్తున్నాడు. రష్యాకు చెందిన 30 ఏళ్ల అమ్మాయిలతో, 70, 80 ఏళ్ల వయసు గల అధినేతలు సెక్స్ రాకెట్ లో ఇరుక్కున్నారు. న్యూడ్ ఫోటోలు, వీడియోలు ఇరాన్ దేశంలో ఉన్నాయనే భయంతో బాంబులు పడ్డాయి. ఇదీ అసలు రహస్యం. రేపటి దాక గ్యాస్ ఉంటుందని చెప్పగలిగే మొనగాడు ఎవరైనా ఉన్నారా? ధరలు పెరగదని చెప్పే ధీరుడు ఎవరైనా ఉన్నారా? లక్షల కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి, యుద్ధ విమానాలు కొంటున్నారు. నెహ్రూ, మన్మోహన్ సింగ్ హాయాంలో ప్రజల డబ్బుతో ఎన్ని యుద్ధ విమానాలు కొన్నారు? యుద్ధం జరగబోయే రెండు రోజుల ముందు ప్రధాని ఇజ్రాయెల్ వెళ్లాడు. శాలువాలు కప్పించుకున్నాడు. ఆయన సాధించిన విదేశీ దౌత్య విజయాలు ఏందని ప్రశ్నించారు.

**ఏపీలో నలుగురు బ్రోకర్లు...**

ఏపీకి నలుగురు బ్రోకర్లు ఉన్నారు. వాళ్ళు చెప్పిన పనులే అధికారులు చేస్తున్నారు. ఫైళ్ళపై సంకాతాలు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ అవినీతిలో కూరుకుపోయింది. పేరుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కలెక్టర్లతో కాన్ఫరెన్స్, పింఛన్లు పంపిణీకే ముఖ్యమంత్రి పరిమితం అవుతున్నారు. హైదరాబాద్ లో ఇంకా 50 ఏళ్ళ కామన్ క్యాపిటల్ గా వుండివుండొచ్చు. కానీ కెసిఆర్ కేసు, అరెస్టుకు భయపడి చంద్రబాబు అమరావతికి పరుగెత్తాడు. 11 ఏళ్లు ముఖ్యమంత్రి పదవి అనుభవించిన వైఎస్ కుటుంబం కడప జిల్లాలో సాధించిన అభివృద్ధి ఏంటి? ప్రతిపక్ష నేత జగన్ లిక్కర్ స్కాం లో 2 వేల కోట్లు, అవినీతి జరిగిందని అందరూ చెప్పుకుంటున్నారు. తినలేదని జగన్ చెప్పగలడా?? నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఒక మెడికల్ కాలేజీ తన వాళ్లకు ఇచ్చాడని, అప్పటి ప్రధాని పివి నరసింహారావు, ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించారు. ఇదీ కాంగ్రెస్ పార్టీ చరిత్ర. కడుపలో రోడ్డు వేసేదానికి రెండు సంవత్సరాలుగా కోటి రూపాయలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే అడుగుతున్నారు. ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. తుళ్ళూరులో కర్రతుమ్మ చెట్లు కొట్టే దానికి రూ. 1000/ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని అన్నారు, ఈ విలేకరులు సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షులు సూర్యరావు మహిళా కాంగ్రెస్ నాయకురాలు అబిదా తదితరులు పాల్గొన్నారు.







# నల్గొండలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**పాల్గొన్న మంత్రి మటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్గొండ టౌన్, మార్చు 12 (వార్త వేదిక సూర్య)**
ప్రభుత్వ పథకాల అమలు పై అవగాహన కల్పించుటకు పట్టణ మరియు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# నూతన వదువరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ మార్చి 12(వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్ బిన్ రెడ్డి నగర్ బీడీ రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగిన వింజమూరు గ్రామానికి చెందిన చంద సత్యనారి గారి కుమార్తె లహరిక -భరత్తేజ గార్ల వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్ డి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దాసు నాయక్, చందర్ నాయక్, శంకర్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఉప ఎన్నికలు లేనట్లేనా...?

**పార్టీలకు ఊరట కలిగేనా ..?**

**హైదరాబాద్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
తెలంగాణలో పది మంది ఎమ్మెల్యేల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లిన్ చిట్ ఇచ్చారు.దీంతో పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు లేనట్లే అని క్లారిట వచ్చింది.దీంతో రాజకీయ పార్టీలకు రిలీఫ్ అన టాక్ నడుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ సుప్రీం కోర్టులో పిటీషన్ వేసింది.

**పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల్లో**

దానం నాగేందర్, కడియం శ్రీహరి, ప్రకాష్ గౌడ్ అరికేపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, కాలే యాదయ్య, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే వీరిపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ తొలుత హైకోర్టు,తర్వాత సుప్రీం కోర్టు వరకు వెళ్ళింది.దీంతో సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనల అనంతరం మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు డైరెక్షన్ ఇచ్చింది. ఇక స్పీకర్ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి విచారణ చేసి తుది తీర్పును ప్రకటించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన పది చోట్ల ఉప ఎన్నికలు వస్తాయని బిఆర్ఎస్ ప్రచారం చేసింది.ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన సందర్భంలో కేటీఆర్ పదే,పదే ఇదే అంశాన్ని చెప్పారు.కానీ స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడంతో ఉప ఎన్నికలు లేనట్లే అని స్పష్టత వచ్చింది. బిఆర్ఎస్ పైకి ఉప ఎన్నికలకు రెడీ అని చెప్పినప్పటికీ లోలోపల మాత్రం ఉప ఎన్నికలు వస్తే ఎలా అనే ఆందోళన ఉండేది. బిఆర్ఎస్ తో పాటు బీజేపీ ఇతర ప్రతిపక్ష పార్టీలు సైతం ఉప ఎన్నికలు రాకుండా ఉంటేనే బెటర్ అనే భావనలో ఉన్నాయట. సాధారణంగా ఉప ఎన్నికలు వస్తే రాజకీయ పార్టీలకు ఆర్థికంగా పెద్ద భారం అవుతోంది.పార్టీ కార్యక్రమాలు, అభ్యర్థుల తరపున ప్రచారం,ఓటర్లకు తాయిలాలు లాంటి అంశాలతో ఉప ఎన్నికలు అంటే భయపడే పరిస్థితి వచ్చింది.సాధారణంగా అధికార పార్టీకి ఉప ఎన్నికలను డీల్ చేయడం పెద్ద కష్టం కాదు.అన్ని వనరులు అధికార పార్టీకి అడ్వాంటేజ్ గా ఉంటాయి. ప్రతిపక్ష పార్టీలకు మాత్రం సవాల్ గా ఉప ఎన్నికలు నిలుస్తాయి. దీంతో ఒకే సారి పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే తమ పరిస్థితి ఏంటి అని ప్రతిపక్ష పార్టీల్లో భయం నెలకొంది.కనీసం ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానంలో అయినా ఉప ఎన్నికలు వస్తాయని భావించారు.కానీ మొత్తం పది మందికి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడంతో ఇక ఉప ఎన్నికలు రావని ప్రతిపక్ష పార్టీలు డిసైడ్ అయ్యాయి. మొత్తానికి ఉప ఎన్నికలు వస్తే ఏం చేయాలనే సందిగ్ధంలో ఉన్న రాజకీయ పార్టీలకు స్పీకర్ క్లిన్ చిట్ ఊరట ఇచ్చింది అనే చర్చ జరుగుతోంది.ఇంతటితో పది మంది ఎమ్మెల్యేల ఎపిసోడ్ కు ఎండ్ కార్డు పడే ఛాన్స్ ఉందా లేక ఏమైనా పరిణామాలు చోటు చేసుకుంటాయా అనేది చూడాలి.

# ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రతిఘటించండి

**సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి**

**పరవాడ.(లంకెలపాలెం), మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రజలంతా వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ మండలం లంకెలపాలెం జాతీయ రహదారిపై యుద్ధ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఇరాన్ పై ట్రంప్ చేస్తున్న దాడులు అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ , అమెరికాల సామ్రాజ్యవాద దాడిని ఖండించని కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని గని శెట్టి తప్పు పట్టారు. ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్ర దేశం. మనకు అవసరమైన మూడు చమురులో అత్యధిక ఈ దేశం నుండి సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించకపోవడం అమెరికా, ఇజ్రాయిల్ నేతలతో కేంద్ర బిజెపి పెద్దలకు ప్రభుత్వానికి ఉన్న కార్పొరేట్ అనుకూల. మతతత్వ అనుబంధం ప్రధానమైనదిగా కనబడుతుంది అని గని శెట్టి అన్నారు.అమెరికా యుధన్మాదాన్ని నిరసించాలని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని నినాదాలు చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనంలో భాగంగా గత పది రోజులుగా ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు కు తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు, వెంటనే యుద్ధాన్ని ఆపాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ ధరలను కేంద్ర బి జె పి ప్రభుత్వం పెంచిందని, మనదేశంలో హోటల్స్ సంక్షోభంలో చిక్కుకున్నాయి. కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచగా, క్షేత్రస్థాయిలో పిచ్చలవిడిగా జరుగుతున్న బ్లాక్ మార్కెటింగ్‌తో హోటల్ యజమానులు దిక్కుతోచని పరిస్థితుల్లో చిక్కుకున్నారు. చిన్న హోటల్ రోడ్డు పక్కన బళ్ళు పై వ్యాపారాలు చేసుకునే వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు ఈ యుద్ధం అవకాశం ఇస్తుందని గని శెట్టి అన్నారు. చమురు నిక్షేపాల కోసం అమెరికా పన్నుతున్న కుట్రలను ప్రపంచ దేశాల్లో వ్యతిరేకిస్తున్నాయని, దేశంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం మౌనం వహించి పరోక్షంగా ఇజ్రాయిల్‌కు సహకరిస్తోందన్నారు. యుద్ధంలో అమెరికా ఇరాన్‌లో ఆసుపత్రిలు, పాఠశాలలపై బాంబుల వర్షంతో పసిపిల్లల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఐ ఎఫ్ ఆర్ కి వచ్చి వెనక్కి వెళ్తున్న నౌకపై అమెరికా దాడి చేసి 100 మంది ఇరాన్ సైనికులను శ్రీలంక సముద్ర జలాల్లో హత్య గావిచింది అని గని శెట్టి అన్నారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారే చర్యలు విడనాడాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బొద్దపు. శ్రీనివాసరావు , అప్పికొండ గోవిందా, టి శ్రీను, జి సూరప్పారావు, టి.మహాలక్ష్మి నాయుడు, టి అప్పారావు, రాజు తదితరులుపాల్గొన్నారు.




# ప్రజా సేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం!

**ప్రజా ప్రతినిధులకు ప్రజా సేవే తొలి ప్రాధాన్యం ఉండాలి..**

**ఎన్నికల వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత ప్రజల సేవకులం..**



**ఖమ్మం, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
గురువారం నాడు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మరియు సర్పంచులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. భగవంతుడు మనకు ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే ఒక అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చారు. మనం రాజకీయాల్లోకి వచ్చినపుడు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయే పనులు చేయాలి. మనం చేసే పని, మనం లేకున్నా నాలుగు కాలాల పాటు మన గురించి గొప్పగా చెప్పుకునేలా ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది.కొద్ది రోజుల్లోనే పంచాయతీల ఖాతాల్లోకి గణనీయంగా నిధులు జమ అయ్యాయి. ఈ నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించాలి. మన సొంత డబ్బును ఎంత జాగ్రత్తగా వాడుకుం టామో.. ప్రజా ధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలి. నిధులకు ప్రజాప్రతినిధులు 'కాపలాదారులుగా' ఉండి, చట్టపరిధిలో ప్రతి పైసాను గ్రామాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఖర్చు చేయాలి. డబ్బుతో అయ్యే పనులకు నిధులు వినియోగించాలి, కానీ కొన్ని సమస్యలు కేవలం సమయస్ఫూర్తితో పరిష్కారమవుతాయి. వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వేసవి కాలం దృష్ట్యా, గ్రామాలలో మరియు డివిజన్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలి. మురుగునీరు రోడ్ల మీద నిలవకుండా డ్రైనేజీ పైప్లైన్ల నిర్వహణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకులం మాత్రమే. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి. ఏ పార్టీ, ఏ జెండా అనేది ముఖ్యం కాదు, ప్రజలకు మంచి చేశామా లేదా అనేదే ముఖ్యమని అన్నారు.

# తాగిన మత్తులో వీరంగం

**మేడ్చల్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)**
ఉప్పల్ బీరప్పగడ్డ లోని శ్రీ విజయ దుర్గ వైన్స్ వద్ద గంజాయి మత్తులో ఎల్లారెడ్డి అనే వ్యక్తి హల్చల్ చేశాడు. హల్చల్ చేస్తూ వైన్స్ వద్ద ఉన్న ఫిష్ అమ్మే వ్యక్తిని, వైన్స్ సిట్టింగ్‌లో ఉన్న కస్టమర్‌ల వద్ద వీరంగం సృష్టించాడు. బీర్ బాటిల్ పగలకొట్టి సిట్టింగ్ లో ఉన్న వ్యక్తుల వద్ద భయాందోళన సృష్టించాడు. బీర్ బాటిల్ పట్టుకొని వ్యక్తుల పైకి వెళ్తుంటే వైన్స్ వద్ద కనీసం ఆపేవాళ్లు లేకుండా పోయింది. ఎల్లారెడ్డి, మరికొంత మంది గంజాయి బ్యాచ్ సేవిస్తూ జులాయిగా తిరుగుతారని తెలుస్తుంది. విజయ దుర్గ వైన్స్ వద్దకి ఒక్క ఎల్లారెడ్డి మాత్రమే వచ్చి హల్చల్ చేశాడు. ఎల్లారెడ్డి తో పాటు వారి బ్యాచ్ వస్తే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించలేని పరిస్థితి. వైన్స్ షాప్ యజమానులు, భద్రతపై దృష్టి సారించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వైన్స్ షాప్ చుట్టు ప్రక్కల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కొండగడపలో మేకల దొంగతనం



**మోత్కూరు, మార్చి 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో గురువారం తెల్లవా రుజామున మేకల దొంగతనం కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన రైతు దొండ లింగమల్లు యాదవ్ కు 5 మేకలు ఉన్నాయని వాటిని దొంగలు దొంగలించారని బాధితుడు లింగమల్లు యాదవ్ తెలిపారు. మేకల విలువ సుమారు 50,000 రూపాయలు ఉంటుందని లింగమల్లు పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సి.వెంకటేశ్వర్లు తెలిపారు .

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**మోత్కూరు, మార్చి 12 (వార్త వేదిక సూర్య):** విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండలంలోని. పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అన్నారం. గురువారం ఆ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశ అంటేనే పదవ తరగతి నుంచి ప్రారంభమౌవుతుందని,, విద్యార్థులు చెడు మార్గంలోకి వెళ్లకుండా సన్మార్గం ప్రయాణిస్తే భవిష్యత్ లో తన అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కాముల లింగమల్లు, గాదె వెంకటేశ్వర్లు, దర్శనం వెంకన్న, బండారు మల్లయ్య, వంగూరి యాదయ్య, చిరుమర్తి యాదయ్య, కే కవిత, డి తిరుపతి, కృష్ణవేణి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో శానిటేషన్ డ్రైవ్



**మోటకొండూర్, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** ప్రజా పాలన ప్రగతి నివేదిత కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో బాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండలం, ఆరెగూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూం కాలనీలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీరాములు, ఎంపీడీఓ ఇందిర, ఏ ఈ కళ్యాణ్,ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి జామాల్ నాయక్,సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్ ,ఉప సర్పంచ్ లతా నాగరాజు, వార్డు సభ్యులు పల్లె భాస్కర్ ,మారబోయిన పద్మ పాండు, కొల్లూరి ఆంజనేయులు ,కొల్లూరి శ్రీహరి, పేరబోయిన మాధురి శ్రీకాంత్ ,గ్రామపంచాయతీ సిబ్బంది హతీదితరులు పాల్గొన్నారు.

## కల్వకోల్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగను సన్మానించిన చిక్కిరి శ్రీకాంత్



**మహేశ్వరం మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ,మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఒక దళిత జాతిలో పుట్టిన బిడ్డ ఎమ్మార్పీఎస్ ఎజెండగా పెట్టుకొని ప్రతి దళిత బిడ్డలకు ఎక్కడ అన్యాయం జరుగుతుంది అంటే అక్కడికి వెళ్లి పోరాటం చేసి న్యాయం చేసే విధంగా పోరాడిన వ్యక్తి బక్కని రవి మాదిగ, మరోవైపు తన తల్లి 25 సంవత్సరాలు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గా పనిచేస్తూ విధులు నిర్వహించడం జరిగింది . నేడు అదే గ్రామానికి గ్రామ సర్పంచిగా గెలుపొంది ఆదర్శంగా నిలిచింది తన సొంత గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల పక్షాన ఉన్నందువల్లనే ఈ యొక్క గెలుపు అని దళిత బిడ్డలు అన్ని రంగాలలో ముందుండాలని మండల కేంద్రంలోని ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా వీధిలైట్ల సమస్య డ్రైనేజ్ లాంటి సమస్యలు ఉన్నాయని తెలిసిన వెంటనే వెళ్లి అక్కడ కార్యక్రమంలో పాల్గొని ఆదర్శంగా నిలుస్తున్నటువంటి సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు,

## ట్రాక్టర్ పల్టీ : తప్పిన ప్రాణాపాయం



**మోత్కూరు, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ మూలమలుపు వద్ద ఎర్ర మట్టితో వెళ్తున్న సోనాలిక ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి పల్టీ పడింది. ఓవర్ స్పీడ్ కారణంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు.

## కుల, మతాలతో కొన్ని పార్టీలు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయి

- **హిందూ, ముస్లింలు సోదరభావంతో మెలగాలి: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**
- **జల్ పల్లి డివిజన్ లో జరిగిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్**



**మహేశ్వరం మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లిలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... సెక్యులర్ భావాజలమే భారతదేశ ప్రజల బలమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహంగీర్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం, రాష్ట్రంలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు, పార్టీలు కలిసి కుల, మతాలను విడదీసి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు.హిందూ, ముస్లిం భాయి.. భాయి నినాదం స్వాతంత్ర్యం నాటి నుంచి ఉందన్నారు. సోదర భావంతో కలిసి మెలిసి పండుగలను జరుపుకోవాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈనెల 17న జల్ పల్లి, పహాడీషరీఫ్, షహీన్ నగర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు కిచ్చెన్న ప్రకటించారు. అందరం సమానం... కులం, మతం వ్యక్తిగతమని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ దాడి సురేందర్ రెడ్డి – పద్మ కుమారుడు యశ్వంత్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వేను రెడ్డి రాజు, చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్.



## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో

# విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ

- **విద్యార్థులు టెన్త్ క్లాసులో 10 10 ర్యాంక్ సాధించాలి**
- **ప్రిన్సిపల్ సుధాకర్**







**మహేశ్వరం మార్చి 12 వార్త వేదిక సూర్య :** మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించ బడుతున్న మహాత్మా జ్యోతిరావు పూలె తలకొండపల్లి, రాజేంద్రనగర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఎంతో ఘనంగా ఏర్పాటు చేసారు. విద్యార్థులచే తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్ల క్రమశిక్షణ విషయంలో పాఠశాలలో వచ్చిన అభివృద్ధిని చూసి ఈ పాదాపూజా కార్యక్రమం మా హృదయంలొ చెప్పలేనంత సంతోషం నింపారని తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ కి కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఎంతో మంది ప్రిన్సిపాల్ మారిన సుధాకర్,వంటి ప్రిన్సిపాల్ రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, మాట్లాడుతూ విద్యార్థులు అన్న పాఠశాల అన్న నాకు ఎంతో ప్రేమఅని క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తయారు చేయడమే నా ధ్యేయం అని తెలిపారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఇద్దరు సహకారం ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు లో మంచి బాటలు వేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఏటీపీ తులశిరాం, నీలా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గిన్నారు.

## ఉద్యోగుల నుంచి లంచం తీసుకున్న ఎస్టీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అరెస్ట్





**మోత్కూరు, మార్చి 12 (వార్తా వేదిక సూర్య)::** మోత్కూరు సబ్ ట్రెజరీ (ఎస్టీఓ) కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఖదీర్‌ను లంచం తీసుకున్న ఆరోపణలపై అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు నల్లగొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర తెలిపారు. మోత్కూరు సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని గురువారం ఏసిపి అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 4న గుండాల మండలం నుంచి మోత్కూరుకు డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న ఎంఫీఓ జనార్ధన్ రెడ్డి తన వేతన బిల్లులు డ్రా చేయించుకునేందుకు ఎస్టీఓ కార్యాలయానికి వెళ్లగా, బిల్లులు చేయాలంటే డబ్బులు ఇవ్వాలని ఖదీర్ డిమాండ్ చేసినట్లు చెప్పారు. దీంతో బాధితుడు ఫోన్‌పే ద్వారా డబ్బులు బదిలీ చేసినట్లు ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తదుపరి ఫిబ్రవరి నెల అకౌంట్ డ్రా చేయించుకునేందుకు వెళ్లినప్పుడు కూడా ఖదీర్ మళ్లీ డబ్బులు కోరినట్లు వెల్లడించారు. ఇదే విధంగా గుండాల మండలానికి చెందిన ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఒక సీనియర్ అసిస్టెంట్‌ను కూడా డబ్బులు కోరినట్లు సమాచారం అందిందని చెప్పారు. ఈ విషయంపై వారు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఖదీర్ అప్రమత్తం అయ్యాడని, అయితే అప్పటికే ఏసీబీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని నాంపల్లి కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఖదీర్ స్వస్థలం భువనగిరిలోని అతని నివాసంలో కూడా సోదాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి తక్షణమే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఏసీబీకి ట్విట్టర్ ఖాతా కూడా ఉందని, అక్కడి ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపతం చేయడం కోసమే పాఠశాలల తనిఖీలు





**మోత్కూరు, మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగు పరి చేందుకు, మౌళిక సదుపాయాలను తనిఖీలు చేస్తున్నట్లు ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం పేర్కొంది. గురువారం ఈ మేరకు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్, పద్మశాలి కాలనీ, కాశవారిగూడెం, ఇందిరా నగర్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ లను చేపట్టారు. ఈ సందర్భంగా ప్యానెల్ ఇన్స్పెక్షన్ నోడల్ బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి లు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పనితీరు పై ప్యానెల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల పరిసరాల పరిశుభ్రత, క్రీడలు, లైబ్రరీ, నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్స్, ఎఫ్,ఎల్ ఎన్, ఉపాధ్యాయుల హాజరు స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్నం భోజన పథకం అమలు అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రతి నిత్యం అలైన్మెంట్ పాటించాలని ఉపాధ్యాయ సమక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి పాఠశాలల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పుష్పలత, పరమేశ్వరి, నర్సయ్య, సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి స్టేజి వద్ద అన్ని ఆర్టీసీ బస్సులు ఆపాలి

- **సిపిఐ డిమాండ్**



**యాదగిరిగుట్ట మార్చి 12 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో హైదరాబాదు నుండి యాదగిరిగుట్టకు, యాదగిరిగుట్ట నుండి హైదరాబాదుకు వెళ్లే ఆర్టీసీ బస్సులు అన్నింటిని గుండ్లపల్లి వద్ద ఆపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఆర్టీసీ డిపో సీఐ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామం నుండి అనేకమంది విద్యార్థులు భువనగిరిలో ఉన్నటువంటి కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఉదయం సమయంలో వెళ్లేటువంటి విద్యార్థులకు మరియు మహిళలు, ప్రజలకు సమయానికి వారి గమ్య స్థానాలకు వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుమీద గంటల తరబడి నిలబడిన బస్సు ఆపే పరిస్థితి లేదని వాపోయారు,చాలాసార్లు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదన్నారు,గుండ్లపల్లి రెవెన్యూ పరిధిలోనే ఆర్టీసీ బస్టాండ్,డిపో ఉండాలని సిపిఐ ఆధ్వర్యంలో గోదా యాదగిరి గారి నాయకత్వంలో పోరాటం చేసి సాధించిన బస్టాండ్,మరియు గుండ్లపల్లి రైతులు త్యాగాలు చేసి భూములు ఆర్టీసీ బస్టాండ్,డిపోకు ఇవ్వడం జరిగింది,కానీ ఆర్టీసీ అధికారులు మాత్రం గుండ్లపల్లిలో బస్సులో ఆపకుండా ప్రజలందరినీ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ,వెంటనే డిపో మేనేజర్ స్పందించి గుండ్లపల్లి స్టేజి వద్ద బస్సులు అన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ఏఐటియుసి మండల కార్యదర్శి గోపగాని రాజు,8వ వార్డ్ కార్యదర్శి ముక్కెర్ల పెంటయ్య భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు కంబాల వెంకటేష్,కంబాల యాదగిరి, తోటకూరి శ్రీశైలం, శెట్టి నరసింహ,కంబాల శ్రీశైలం,సత్యం,బండ రామచందర్,కంబాల రాజు, సంఘీ అరవింద్,కంబాల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

- **ఘనంగా ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుక**



**యాదాద్రి భువనగిరి మార్చి 12 (వార్తా వేదిక సూర్య):** మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని డాక్టర్ వీణ ప్రోగ్రామ్ ఆఫీసర్ అండ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆక్షన్ఎయిడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వేడుక జరిగింది. ఈసందర్భంగా పలువురు మహిళా ఉద్యోగులు మరియు ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ లు మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్ష లేకుండా అన్ని రంగాలలో సమాన అవకాశాలను అంది పుచ్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక , రాజకీయ రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి మొదలుకుంటే సేవా రంగంలో ఫ్రంట్ లైన్ వర్కర్లుగా మహిళలే అధికంగా ఉన్నారని, అక్కడినుండి అత్యున్నత స్థాయికి ఎదగడానికి ప్రభుత్వాలు తగు పాలసీలు తీసుకురావాలని, ఇప్పటికే కొన్ని పాలసీలు ఉన్నపటికీ మరిన్ని నూతన విధానాలు తీసుకురా వాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళా చదువు కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే పోరాటాన్ని మరువలేని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆక్షన్ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా హాస్టల్ వెల్ఫర్ అధికారులు సోనీ, రాజాలు బాయి, ఇందిరా, విజయశాంతి, కృష్ణవేణి, డిఆర్డిఏ నుండి రమణ, ఐసిడిఎస్ నుండి లలిత, అరుణ, రుక్మిణి, రాములమ్మ, పుష్ప, ఆశా వర్కర్లు పుష్ప, అనిత, ఆక్షన్ఎయిడ్ ఎల్ఆర్పి ప్రతినిధులు కవిత, శోభారాణి, చంద్రకళ, అనూష, శిరీష, మాధవి తదితరులు ప్రసంగించగా సుమారు డెబ్బై మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

**మోత్కూరు, మార్చి 12 (వార్తా వేదిక సూర్య ) :** ఏడాది కాలంగా చదువులు కొనసాగించి నేడు ఇంటర్ ప్రథమ పరీక్షలు కెమిస్ట్రీ కామర్స్ ముగియడంలో విద్యార్థులలో ఆనందం వెదజల్లింది. హమ్మయ్య పరీక్షలు అయిపోయాయి బాబోయ్ అంటూ ఊపిరి పీల్చుకున్నారు. 8మంది గైర్వాజరు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలో జనరల్ గ్రూప్ లో 03 ఒకేషనల్ 05 మొత్తం 8మంది గైర్వాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూప రిండెంట్ పి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు. ఈ పరీక్ష కేంద్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డు ఫ్లయింగ్ స్కాడ్ లు సురేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగస్వామి తనిఖీలు చేశారు. వారి వెంట చీఫ్ సూపరిండెంట్ పి విజయలక్ష్మి, ఏ.ఆర్. ఎస్.ఐ వెంకట్, డిప్యూటీ తహాశీల్దార్ వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఏకో బజార్



**రామన్నపేట, మార్చి 12 (వార్త వేదిక సూర్య) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నందు గురువారం ఏకో బజార్ యాక్టివిటీలో భాగంగా, మట్టితో విగ్రహాలు , మరియు సీడ్ బాల్స్ ని విద్యార్థులతో తయారు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు . ఈ యాక్టివిటీస్ ద్వారా పర్యావరణ సమతుల్య ప్రాముఖ్యాన్ని, మరియు అడవుల పెంపకంగురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, డాక్టర్ కిషన్, డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీత, అనిత, డాక్టర్ రవీంద్రరావు, డాక్టర్ రాచమల్ల శ్రీను, టి శ్రీనివాసులు, అమర్, నరేష్, ఆంజనేయులు, రాదిక, రవి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 14న ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం



**మోత్కూరు, మార్చి 12 (వార్త వేదిక సూర్య ) :** ఈనెల 14న స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జనరల్ పిజిషియన్, గైనకాలజిస్ట్, దంత వైద్యులు, (అస్తల్మాలజిస్ట్ ) శిశు వైద్యులు (పీడియాట్రిషన్ ) ఆర్థోపెడిక్ నిపుణులు హాజరవుతున్నారన్నారు. ఈ శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్ తో వచ్చి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హేమంత్ కుమార్ కోరారు.

## రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన డాక్టర్ చీకోటి ప్రవీణ్ కుమార్



**మహేశ్వరం మార్చి 12 వార్త వేదిక సూర్య:** భారతీయ జనతా పార్టీ డాక్టర్ చికోటి ప్రవీణ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన శుభ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేసిన డా.చీకోటి ప్రవీణ్ కుమార్, ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైనందుకు పార్టీకి ఎల్లప్పుడూ సేవ చేస్తే పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం కష్టపడతానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్, మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు,

# నరసింహుని సన్నిధిలో రాష్ట్ర గవర్నర్









**యాదగిరిగుట్ట మార్చి 12 ( వార్త వేదిక సూర్య ) :** రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని గురువారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు.తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భవానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు.కార్య నిర్వాహణాధికారి స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు.అనంతరం అనుబంధ దేవాలయం శ్రీ పర్వత వర్ధిణి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్ దంపతులు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన



**రామన్నపేట, మార్చి 12(వార్తా వేదిక సూర్య):** ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి కోరారు. రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్ లో గురువారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను క్షుణ్ణంగా వివరించారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ డి. రామ నర్సయ్య, పాఠశాల ప్రిన్సిపల్ పి జనార్ధన్ రావు , ఫైర్ సిబ్బంది ,పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ సౌజన్యంతో పిల్లాయిపల్లి కాలువ లిఫ్టు పనులు
## ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి




**చౌటుప్పల్ ,మార్చి 12(వార్తా వేదిక సూర్య)** మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం దివిస్ పరిశ్రమ లింగోజీ గూడెం సౌజన్యంతో పిల్లయపల్లి కాలువ నుండి పైపు లైను వేసి లిఫ్ట్ ద్వారా లోద్ది కుంట, గంగ దేవి కుంట లను నీటి తో నింపే పనులను గురువారం కాలువ కమిటీ అధ్యక్షులు మరియు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా కాలువ సాధన కమిటీ నుండి రైతులందరమూ మునుగోడు శాసన సభ్యులను కలిసిన వెంటనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో దివిస్ పరిశ్రమ యాజమాన్యం తో మాట్లాడి వారి సిఎస్ఆర్ నిధుల తో లిఫ్ట్ మంజూరు చేయించి ఈ ప్రాంత రైతుల బీడు భూములను సాగు భూములుగా మార్చే భాగ్యం కల్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లక్కారం గ్రామ రైతుల కృతజ్ఞతలు తెలియ జేశారు. మరియు ఆదేశాల మేరకు ఒక్కమాట చెప్పగానే వెంటనే స్పందించి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ కింద ఒక కోటి ఆరు లక్షల నిధులను లిఫ్ట్ స్కీమ్ కు మంజూరు చేసిన దివిస్ పరిశ్రమ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దివిస్ పరిశ్రమ సి ఎస్ ఆర్. విభాగం ప్రతినిధి గోపి గారు,స్థానిక 08 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ ఎంపీటీసీ కాసార్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, గుండె బోయిన నర్సింహా యాదవ్, సూరకంటి మధుసూదన్ రెడ్డి, ఆకుల తిరుమల్ రెడ్డి, మునుకుంట్ల మల్లేశం గౌడ్, రాసాల ఐలయ్య, మునుకుంట్ల యాదయ్య గౌడ్, గంటిల యాదయ్య, తోటకూర రాములు యాదవ్, గోపన బోయిన పెద్ద పెంటయ్య, తోటకూర జంగయ్య, సూరకంటి రాఘవ రెడ్డి, పాశం రాజేష్,ఆకుల యాదిరెడ్డి, రాసాల రవి తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక: ప్రకృతి గర్భగుడి

మన హృదయం ప్రకృతి గర్భగుడిగా మారిన వేళ,
వర్షపు చినుకులు అభిషేకాలై జలజలా కురిశాయి.
గాలుల సున్నిత నాదం మంత్రోచ్చారణై పలికిన వేళ,
పక్షుల గానధారలు ఘంటానాదాలై మార్మోగాయి.
భూమి ఒడిలో మొలిచిన ప్రతి పచ్చ మొగ్గ,
దైవసాన్నిధ్యపు మౌన ప్రతిమగా నిలిచింది.
సూర్యకిరణాలు హారతులై వెలుగులు చిందించగా,
చంద్రకాంతి కరుణా ప్రసాదంలా జాలువారింది.
కానీ ---
మనిషి మనసులో మొలిచిన స్వార్థపు ముళ్లు
ఆ ప్రకృతి గర్భగుడిని గాయపరిచాయి.
అసూయ అనే అగ్నికణం ఎగసి పడిన వేళ
హృదయ పవిత్రత బూడిదగా మారింది.
అహంకారం అనే అంధకారం కమ్ముకున్నప్పుడు
ఆత్మదీపం మసకబారింది.
ద్వేషం అనే విషగాలి వీచిన క్షణంలో
జీవన వనమే వాడిపోయింది.
అడవులను నరికిన కత్తుల ధ్వని
మనిషి ఊపిరినే మూలం నుంచి కోసేసింది.
పక్షుల గానాలు నిశ్శబ్దంలో కలిసిపోతూ
ప్రకృతి ఆలయం శూన్యంగా మారింది.
మన హృదయం మళ్లీ పవిత్రమైతేనే
ప్రకృతి గర్భగుడి తిరిగి వెలుగుతుంది.
మన ప్రేమే హారతి, మన కరుణే పూజగా మారితే
ఈ భూమి మళ్లీ దైవాలయంగా వికసిస్తుంది.
పకృతిని కాపాడాలని కోరుకుంటూ...

శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం, చరవాణి 9347042218



## పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా రాయాలి

▸▸ మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్

**వలిగొండ, మార్చి 12 (వార్తా వేదిక సూర్య) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గురువారం రోజున ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వలిగొండ మండల కేంద్రంలో బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు భయాందోళనకు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ జిల్లాలో వలిగొండ మండలం మొదటి స్థాన ంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయికుమార్ నాయకులు ఉదయ్ సల్మాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఇరాన్ పై ఇజ్రాయిల్ , అమెరికా సామ్రాజ్యవాద యుద్ధాన్ని ఆపాలి

▸▸ ఏఐఎస్ఎఫ్ డిమాండ్

▸▸ యుద్ధం వద్దు శాంతి ముద్దు




**యాదాద్రి భువనగిరి మార్చి 12 వార్తా వేదిక సూర్య:** ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ ఇరాన్ పై సామ్రాజ్యవాద దేశాలు ఇజ్రాయిల్ ,అమెరికా చేస్తున్నటువంటి దాడుల నేపథ్యంలో అక్కడున్న పిల్లలు, పెద్దలు, ఆస్తులు, ప్రాణ నష్టం వాటిల్లుతున్న సందర్భంలో ఆ దేశం భయాందోళనలకు గురవుతున్న సందర్భం అని , ఈ ఘటనలను ఐక్యరాజ్యసమితి, తో పాటు ప్రపంచ దేశాలన్నీ కూడా ఖండిస్తున్నాయి. అయినా అమెరికాకు ఇజ్రాయిల్ కు చీమకుట్టినట్లైనా లేదు. లెనిన్ మహాశయుడు చెప్పినట్లుగా పెట్టుబడి దారి అత్యున్నత దశ సామ్రాజ్యవాదం అని ఇప్పుడు ప్రస్తుత కాలంలో అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న సామ్రాజ్యవాద ఆధిపత్య యుద్ధామని ప్రకటిస్తూ ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ యుద్ధం వద్దు శాంతి ముద్దు. అంటూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రగతిశీల ఆలోచనపరులందరూ కూడా యుద్ధాన్ని వ్యతిరేకించి ఇరాన్లో శాంతిని నెలకొల్పాలని ప్రకటించారు. అలాగే అక్కడ 108 మంది విద్యార్థినీలు చనిపోవడం అత్యంత బాధాకరమని యుద్ధం ఆకలి, బాధలను, మరణాలను తెచ్చి పెడుతూ ఒక విచ్చల విడితనంతో సమాజాన్ని నాశనం చేస్తుంది . కావున ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాట్లాడుతూ సామ్రాజ్యవాద దేశాలు ఆధిపత్యాన్ని చూపిస్తూ పిల్లలతో పాటు ప్రజలపై కూడా విచక్షణారహితంగా ఏకపక్ష మారణకాండ కు పాల్పడుతున్నాయి .ముస్లిం దేశాల వాళ్ళు ఈ పని చేస్తే ఉగ్రవాదులుగా ముద్ర వేసి ఇంకా గోల చేసేవారు. కావున ఇరాన్ పై ఈ రెండు దేశాలు యుద్ధాన్ని ఆపి ఇరాన్లో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్ ఎలేందర్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**